క్లుప్తంగా

ట్యాబ్‌లతో విప్లవాత్మకమైన మార్పు



వినుకొండ(నూజెండ్ల): రూరల్ పరిధిలోని ఏనుగుపాలెంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇంటరాక్టివ్ పానల్ బోర్డు ద్వారా అత్యుత్తమ విద్య, ట్యాబ్‌ల ద్వారా పాఠ్యాంశాలను విద్యార్థులు అర్థం చేసుకోగలరని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మొండితోక మరియమ్మ, గ్రామసర్పంచ్ మాదినేని వెంకటలక్ష్మి, విద్యాకమిటీ చైర్మన్ రావులపల్లి కోటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు జె.ఎలీషా, ఉపాధ్యాయినీ శైలజ, నాగండ్ల రాజా, మురళీకృష్ణ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

భూహక్కు, భూరక్షలో మెగాస్టోన్ మేళా

బొల్లాపల్లి: జగనన్న భూహక్కు, భూరక్షలో భాగంగా రీసర్వేలో భూములు సాగు చేసుకునే రైతులకు న్యాయం చేస్తామని తహసీల్దార్ ఎస్.దుర్గేశ్వరరావు తెలిపారు. మండంలోని వడ్డెంగుంట గ్రామరెవెన్యూ పరిధిలో రీసర్వేలో భాగంగా మెగా స్టోన్‌మేళా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశానుసారం భూహక్కు రైతులకు హద్దులు నిర్ణయించి సరిహద్దు రాళ్ల ఏర్పాటు చేయడమైందని తెలిపారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ జి.శివశ్రీనివాసరావు, గ్రామసర్వేయర్లు, వీఆర్వోలు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఏఎంజీ విద్యార్థి



చిలకలూరిపేట: ఏఎంజీ హైస్కూల్‌కు చెందిన పదోతరగతి విద్యార్థి పిడుగురాళ్ల సాంబశివరావు జాతీయ స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల నరసరావుపేటలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ అండర్ –19లో పోల్‌వాల్ట్ విభాగంలో రజిత పతకం సాధించాడు. దీని ద్వారా మహారాష్ట్రలోని చంద్రపూర్‌లో ఈ నెల 26 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి సాంబశివరావును ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ మహంతి, స్కూల్ హెచ్‌ఎం కృపాదానం, పీఈటీలు రాజు,రాజేష్ తదితరులు అభినందించారు.

వైద్యశాలకు వీల్‌చైర్ బహుకరణ



ఈపూరు: స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు ఈపూరు గ్రామానికి చెందిన కప్పెర పరమేశ్వరరావు శనివారం వీల్‌చైర్‌ను బహుకరించారు. తమ తల్లి కప్పెర సాయమ్మ జ్ఞాపకార్థం వీల్‌చైర్‌ను బహుకరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందుకు గాను గ్రామస్తులు, వైద్యసిబ్బంది పరమేశ్వరరావును సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ లక్ష్మి, వైద్యులు ప్రభాకరరావు, భాస్కరరావు, పారా మెడికల్ అసిస్టెంట్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగాలు



ఈపూరు: మండల కేంద్రంలో శనివారం పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన రైతు రామనాదం సుబ్బారావుకు చెందిన వరి పొలంలో 5''5 కొలతల విస్తీర్ణంలో వరి కంకులను నూర్పగా 24.750 కేజీలు ధాన్యం వచ్చినట్లు, అదేవిధంగా యర్రం సుబ్బారెడ్డి పొలంలో పంట కోత ప్రయోగం చేయగా 19.900 కేజీలు వచ్చినట్లు మండల వ్యవసాయాధికారి రామారావు తెలిపారు. కార్యక్రమంలో శేషుబాబు పాల్గొన్నారు.

నేడు చినకంచర్లలో ఉచిత వైద్య శిబిరం

శావల్యాపురం: మండలంలోని చినకంచర్ల గ్రామంలో ఎంపీపీ స్కూలు ప్రాంగణంలో అమ్మ డిజిటల్ ఫెక్స్ ప్రింటింగ్ వారి సారథ్యంలో హెల్త్ హాస్పిటల్ విజయవాడ వారి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం నేడు నిర్వహించుతున్నట్లు కమిటీ సభ్యులు పాపసాని సురేష్ తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా యాంజియో గ్రామ్ పరీక్షలు చేస్తారన్నారు.

వైకుంఠనాథ... పాహిమాం

వేర్వేరు ప్రాంతాల్లో శ్రీవారి ఉత్తరద్వార దర్శనం



వేల్పూరులో స్వామి వారి మూలవిరాట్

నరసరావుపేట ఈస్ట్: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని వైష్ణవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రీవారు ఉభయ దేవేరులతో గరుడ వాహనంపై ఉత్తర ద్వార దర్శనంతో భక్తులను అనుగ్రహించారు. శ్రీ పట్టాభిరామ స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త నాగసరపు సుబ్బరాయగుప్త ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు నిర్వహించి గరుడ వాహనంపై ప్రత్యేకంగా అలంకరించి భక్తులను దర్శనానికి అనుమతించారు. అలాగే పాతూరులోని శ్రీ నీలాదేవి పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి, ఎన్‌జీఓ కాలనీలోని వెంకటేశ్వరస్వామి, బరంపేటలోని శ్రీ లీలా వేంకటేశ్వరస్వామి, కోటప్పకొండ రోడ్డులోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయాలలో స్వామివారు గరుడ వాహనంపై దర్శనమివ్వగా శ్రీ పాండురంగస్వామి ఆలయంలో శ్రీవారు శ్రీరంగనాథుని అలంకరణలో శేష వాహనంపై భక్తులను అనుగ్రహించారు. ఉదయం 6 గంటల నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు జరిపారు.

నాదెండ్లలో..

నాదెండ్ల: డిసెంబర్ 23 నుంచి జనవరి 1వ తేదీ వరకూ వైష్ణవాలయాల్లో వైకుంఠ ద్వార దర్శనం చేసుకుంటే ఎంతో పుణ్యం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. శనివారం ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని భక్తులు వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ముందుగా ఆలయాల్లో పూజలు నిర్వహించి అనంతరం 5 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనం నిర్వహించారు. స్వామివార్లకు ప్రత్యేక రథంపై గ్రామోత్సవం నిర్వహించారు. గణపవరంలో నూతనంగా నిర్మించిన కోదండరామాలయంలో ఆలయ ప్రధాన పూజారులు దర్శి ఉమామహేశ్వర్, అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో స్వామివార్లను అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. ఇదే గ్రామంలోని రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ఉత్తర ద్వారదర్శనం నిర్వహించారు. గ్రామానికి చెందిన శివనాగేంద్రస్వామి భజన బృంద, గీతా సమాజం వారిచే భజనా కార్యక్రమాలు నిర్వహించారు. జనవరి 14వ తేదీన గోదాదేవి కల్యాణం నిర్వహించనున్నారు. కార్యక్రమాలను మున్సిపల్ వైస్ చైర్మన్, ఆలయ కమిటీ అధ్యక్షుడు వలేటి వెంకటేశ్వరరావు, గొరవ అడ్డయ్యను మాజీ సర్పంచ్ కెల్లంపల్లి సుందరరావు, కార్యదర్శి కెల్లంపల్లి అచ్చయ్య, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.



వినుకొండలో ప్రత్యేక పుష్పలంకరణలో వెంకటేశ్వర స్వామి వారు

వినుకొండలో...


వినుకొండ టౌన్: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం తెల్లవారుజామునుండే పట్టణంలోని పలు వైష్ణవాలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రధానంగా పట్టణంలోని శ్రీనివాస నగర్‌లో వేంచేసియున్న అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో ప్రత్యేక పుష్పలంకరణలో స్వామివారి రూపును ఏర్పాటు చేయగా, భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్థానిక శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాలను అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఉత్తర ద్వార దర్శనం కల్పించడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని ఆలయ అర్చకులు శ్రీనివాస శ్రావణ్ కుమార్ తెలిపారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను స్వామివారి సేవకులు, కమిటీ సభ్యులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు రెడ్డి బంగారయ్య, సెక్రటరీ అచ్యుత కృష్ణ సుబ్బారావు, కోశాధికారి కళ్ళ రామకోటేశ్వరరావు, కమిటీ సభ్యులు, స్వామివారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

శావల్యాపురంలో....

శావల్యాపురం: మండలంలోని కారుమంచి శావల్యాపురం, పొట్లూరు, వేల్పూరు, మతుకుమల్లి, కనమర్లపూడి తదితర గ్రామాల్లో ముక్కోటి ఏకాదశి పర్వదినం వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు. మండలంలోని కారుమంచి గ్రామంలో వేంచేసియున్న వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారులు కె.కృష్ణామాచార్యులు, రంగాచార్యులు పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు. మండలంలోని వేల్పూరు గ్రామంలో వేంచేసియున్న భూసమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ పూజారీ మారుతీ శర్మ ఆధ్వర్యంలో మూల విగ్రహాన్ని పూలమాలల నూతన పట్టు వస్త్రాలతో అలంకరణ చేసి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలుగ్రామపురవీధుల్లో ఊరేగించారు.



నరసరావుపేటలో పట్టాభి రామ స్వామి వారు



గణపవరంలో దర్శనమిచ్చిన స్వామివార్లు

మండలంలోని గంటావారిపాలెం గ్రామంలో వేంచేసియున్న కోదండ రామ స్వామి దేవాలయంలో మతుకుమల్లి భక్తబృందం సభ్యులచే ఏకనామం నిర్వహించినట్లు కమిటీ సభ్యులు చెన్నంశెట్టి నాగేశ్వరరావు తెలిపారు.

చిలకలూరిపేటలో...

చిలకలూరిపేట: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం వైష్ణవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. తెల్లవారు జామునుంచే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు పట్టణంలోని భూనీలా రాజ్యలక్ష్మీ సమేత లక్ష్మీ నృశింహ స్వామి ఆలయంలో ఉత్తరా ద్వారా దర్శనం చేసుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పెద్దింటి భావన్నారాయణాచార్యులు పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆర్యవైశ్య కళ్యాణమండప ప్రాంగణంలోని పద్మావతి గోదాదేవి సమేత కళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయంలో, మెయిన్ బజారులో ఉన్న సీతారామస్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఆలపాటి పద్మావతి, ధర్మకర్తలు పోలిశెట్టి భవానిదేవి, నల్లపాటి ప్రసన్న తదితరులు పూజల్లో పాల్గొన్నారు.

రొంపిచర్లలో...

రొంపిచర్ల: మండల ప్రజలు ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని శనివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. గ్రామాల్లోని విష్ణు ఆలయాలన్ని భక్తులతో నిండిపోయాయి. మండలంలోని సంతగుడిపాడు గ్రామంలో గల సంతాన వేంకటేశ్వర స్వామి, వడ్లమూడివారిపాలెం కళ్యాణ వేంకటేశ్వరస్వామి, రొంపిచర్లలోని మదనగోపాల స్వామి, వి.రెడ్డిపాలెంలోని సీతారామస్వామి, కోదండరామస్వామి, సంజీవ ఆంజనేయస్వామి తదితర విష్ణుఆలయాల్లో దేవతా మూర్తుల ఉత్సవ విగ్రహాలను అలంకరించి భక్తుల దర్శనార్థం ఉంచారు.



వడ్లమూడివారిపాలెం కల్యాణ వేంకటేశ్వరస్వామి



పూజలు నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నియోజక వర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లింది జగనన్నే

- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- కొండ్రముట్లలో వేర్వేరు కార్యక్రమాలు

ఈపూరు: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లింది ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమేనని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని కొండ్రముట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, వైఎస్సార్ హెల్త్ సెంటర్‌తో పాటు బహుళ ప్రయోజన సౌకర్య గోదామును ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు శనివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల రూపంలో లబ్ధి చేకూర్చారని తెలిపారు. సంక్షేమంతో పాటు ప్రతిగ్రామంలోనూ గ్రామసచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చౌడయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కోపెల దేవరాజ్, గ్రామసర్పంచ్ ఉయ్యాల వెంకటమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు బుచ్చయ్య, సాంబయ్య, గోనుగుంట్ల వెంకట హనుమయ్య, మోపూరి నర్సారెడ్డి, గోలి ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, హనిమిరెడ్డి, వెంకట్రావు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



నూతన భవన శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వలంటీర్లు వారధిలా పనిచేయాలి

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో వలంటీర్లదే కీలకపాత్ర అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. పట్టణంలోని కారంపూడి రోడ్డులో బొల్లా బ్రహ్మనాయుడు కన్వెన్షన్ హాల్‌లో నియోజకవర్గంలోని శావల్యాపురం మండల వలంటీర్లు, గృహసారధులు, సచివాలయాల కన్వీనర్ల ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహించారు. అనంతరం నూతన సంవత్సర కానుకలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, వలంటీర్లు, గృహసారధులు, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర కానుకలను అందజేస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

అగ్నిప్రమాద బాధితులకు ఎమ్మెల్యే చేయూత

వినుకొండ(నూజెండ్ల): నూజెండ్ల మండలం పాతనాగిరెడ్డిపల్లి గ్రామంలో అగ్నిప్రమాద బాధితులకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆర్థికసాయాన్ని అందజేశారు. గ్రామానికి చెందిన దానబోయిన వెంకట్రావు, శ్రీరామ్మూర్తి నివాస గృహాలు అగ్నిప్రమాదంలో కాలిపోయాయి. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే హుటాహుటిన గ్రామానికి వెళ్లి బాధితులకు భరోసా ఇచ్చారు. బాధితులకు రూ.లక్ష ఆర్థికసాయం అందజేశారు. అలాగే ప్రభుత్వం తరఫున ఇళ్లు నిర్మించుకునేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేడం జయరామిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లుయాదవ్, గ్రామసర్పంచ్ పరిమి శేషయ్య తదితరులు ఉన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

యడ్లపాడు: స్థానిక నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో ఆదివారం ఉదయం బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్య శిబిరం నిర్వాహకులు ముత్తవరపు రవీంద్రబాబు, సామినేని శ్రీనివాస్, గోనుగుంట్ల కిరణ్ తెలిపారు. యడ్లపాడు అభివృద్ధి కమిటీ, లింగారావుపాలెం విజన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ శిబిరం ఉదయం 7 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. శిబిరానికి హాజరయ్యే వారు గతంలో తాము వాడే మందుల చీటితో హాజరుకావాలన్నారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

నరసరావుపేట టౌన్: క్రిమి సంహారక మందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడిన యువతి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వన్‌టౌన్ పోలీసుల కథనం ప్రకారం.. కంభంపాలెంకు చెందిన రావి నూతల సునీత (24) ఈ నెల 17వ తేదీ క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమెను కుటుంబ సభ్యులు ఏరియా వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. యువకుడు మోసం చేయడంతో మనస్థాపం చెంది సునీత అఘాయిత్యానికి పాల్పడిందని మృతురాలి తండ్రి డానియల్ పోలీసులకు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అశోక్ కుమార్ తెలిపారు.

ఆరు గొర్రెలు.. ఒకరి ప్రాణం తీసిన లారీ

చిలకలూరిపేట టౌన్: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి, ఆరు గొర్రెలు మృతి చెందిన సంఘటన శనివారం తెల్లవారుజామున జరిగింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బాపట్ల జిల్లా మార్టూరుకు చెందిన యంపరాల పూర్ణయ్య(30) తన బంధువులు, గొర్రెలతో కలసి నాదెండ్ల మండలం గొల్లపాలెం గ్రామానికి బయలుదేరారు. నడిచి వస్తున్న వీరిని తాతపూడి గ్రామ సమీపంలో వెనుక నుంచి గుర్తు తెలియని లారీ ఢీకొట్టింది. ప్రమాదంలో పూర్ణయ్య, ఆరు గొర్రెలు మృతి చెందగా, బంధువు నరసింహకు గాయాలయ్యాయి. పూర్ణయ్య బావ వెంకట సుబ్బారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

26 నుంచి ఆడుదాం -ఆంధ్రా క్రీడా పోటీలు

శావల్యాపురం: ఆడుదాం–ఆంధ్రా కార్యక్రమాన్ని అన్నీ శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మాట్లాడుతూ ఆడుదాం–ఆంధ్రా క్రీడోత్సవాలు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, బాల్‌బ్యాట్‌మెంటిన్ తదితర క్రీడా పోటీలు ఈ నెల 26 నుంచి గ్రామసచివాలయ స్థాయి నుంచి ప్రారంభం అవుతాయన్నారు. ఈ పోటీల్లో 15 సంవత్సరాలు దాటిన యువతీ యువకులు పాల్గొనటానికి అర్హత ఉందన్నారు. ఇప్పటికే సచివాలయ స్థాయిలో వలంటీర్లు మొబైల్ యాప్‌లో 2508 నమోదు చేయాల్సి ఉండగా 2305 మందిని నమోదు చేసినట్లు చెప్పారు. ఈ క్రీడా పోటీలు జనవరి 20 వరకు సచివాలయ స్థాయి నుంచి మండల స్థాయి వరకు జరుగుతాయన్నారు.

యువతను ప్రోత్సహించేందుకే..

బొల్లాపల్లి : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రీడాపోటీలు ఈ నెల 26 నుంచి ప్రారంభమవుతాయని ఇన్‌చార్జి ఎంపీడీవో షేక్ జిలానీబాషా తెలిపారు. మండల కేంద్రంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎంపీడీవో మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు మేళ్లవాగు, గుమ్మనంపాడు, వెల్లటూరు హైస్కూల్స్ పరిధిలో క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టిందన్నారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ పోటీలు స్త్రీ, పురుషులకు నిర్వహిస్తామన్నారు. ర్యాలీలో ఉపాధ్యాయులు బి.శివానాయక్, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



బొల్లాపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

వైభవంగా సెమీక్రిస్మస్ వేడుకలు

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని కారంపూడి రోడ్డులో గల బ్రహ్మనాయుడు కల్యాణమండపం నందు శనివారం సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జీవనజ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని జాషువా కళాప్రాంగణం నందు రాష్ట్రస్థాయి క్రీస్తు గాన లహరి పోటీలు శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మెంబరు మరియదాసు, ఎండీ నిరంజన్, జడ్పీ కోఆప్షన్ మెంబరు గుండాల స్వెనోమ్, సంస్థ అధ్యక్షులు మందా వెంకట్రావు, పాస్టర్ గల్లా అబ్రహాం, హైడ్రాజ్, మరియదాసు, సీహెచ్.జాన్‌సుందరరావు, రెడ్డిబోయిన ప్రసన్నకుమార్, అట్లూరి విజయ్‌కుమార్, మానిక నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నాదెండ్ల: జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ సేవలు ఎంతో విలువైనవని తహసీల్దార్ నాంపల్లి నాగమల్లేశ్వరరావు చెప్పారు. గణపవరం చవిటిపాలెంలోని బైబిల్ ఫెయిత్‌లూథరన్ చర్చిలో శనివారం చిలకలూరిపేట స్వచ్ఛంద సేవా సంస్థ జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు గేరా యాకోబు, రాష్ట్ర ఆరోగ్యశాఖ ప్రోగ్రాం ఇన్‌చార్జి పి.వినయ్‌కుమార్, సొసైటీ సభ్యులు జె.బుల్లిబాబు, కుల్లి రాజా, కాండ్రు సోంబాబు, జాను, సురేష్ తదితరులు ఉన్నారు.

శావల్యాపురం: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సెమీక్రిస్మస్ పర్వదినం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దారు షేక్ జాన్‌సైదులు క్రిస్మస్ కేకును కట్‌చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు.

క్రిస్మస్ సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ

శావల్యాపురం: స్థానిక విమోచన ప్రార్థన మందిరం వారి ఆధ్వర్యంలో మండలంలోని బొందిలిపాలెం గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అనంతరం చర్చిలో క్రిస్మస్ కేకు కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సీహెచ్.కస్తూరి, ప్రశాంత్ నిశాంత్ చర్చి సభ్యులు పాల్గొన్నారు.



గణపవరం బైబిల్‌ఫెయిత్ చర్చిలో నూతన వస్త్రాలు అందిస్తున్న తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు



శావల్యాపురం వేడుకల్లో పాల్గొని క్రిస్మస్ కేకును కట్ చేస్తున్న తహసీల్దారు జాన్‌సైదులు



నాదెండ్లలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

సర్వే రాళ్ల ఏర్పాటుకు సహకరించాలి

నరసరావుపేట ఆర్డీవో ఎం.శేషిరెడ్డి

రొంపిచర్ల: పంట భూముల్లో సర్వే రాళ్లు వేసేందుకు భూమి యజమానులు సహకరించాలని నరసరావుపేట ఆర్డీవో ఎం. శేషిరెడ్డి అన్నారు. మెగా స్టోన్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలో విప్పర్ల గ్రామంలో సర్వే రాళ్లు పాతే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించిన ఆర్డీవో శేషిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వారు జరిపిన రీసర్వే ప్రకారం రైతులకు చెందిన పొలాల్లో వచ్చిన విస్తీర్ణం ప్రకారం సర్వే రాళ్లు పాతిస్తున్నామన్నారు. పొలాల్లో సర్వే రాళ్లు వేస్తున్న సర్వే, రెవెన్యూ సిబ్బందికి రైతులు సహకరించాలని కోరారు. అనంతరం ఆ గ్రామంలో 200 సర్వే రాళ్లు పాతించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.అంకారావు, వీఆర్వో సురేష్, సచివాలయం సర్వేయర్‌లు లక్ష్మణ్, జోసఫ్, కశిరెడ్డి వెంకట కోటిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.



పంట భూముల్లో సర్వేరాళ్లు పాతుతున్న సిబ్బంది, పరిశీలిస్తున్న ఆర్డీవో ఎం. శేషిరెడ్డి

పథకాలు సద్వినియోగం చేసుకోండి

ఎంపీడీవో సీతారామయ్య

శావల్యాపురం: ప్రభుత్వ పథకాలను అర్హులైన వారంతా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య అన్నారు. మండలంలోని వేల్పూరు, పొట్లూరు గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 17 సంక్షేమ పథకాలపై పోస్టర్‌ను అవిష్కరించారు. పీఎం కిసాన్, యోజన పథకంలో భాగంగా మండలంలోని 15 గ్రామపంచాయతీలో 5482 మంది లబ్ధిదారులకు రూ.328.92 లక్షల రూపాయాలు లబ్ధి చేకూరందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బీర్నేడి రత్నప్రభ, పోపూరి జ్యోతి, వైద్యాధికారి యం.రాధాకృష్ణన్, ఏవో పి.ప్రవీణ్, ఈవోపీఆర్‌డీ పి.సుగుణ, ఏపీయం జి.వాసుబాబు, ఐసీడీఎస్ సూపర్‌వైజరు. కుప్పం శ్రీలత, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో సీతారామయ్య